కెరటం (సామాన్యుడి ఆయుధం) న్యూస్
శనివారం 03, ఫిబ్రవరి 2024 తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

### ప్రాజెక్టుల అప్పగింతతో

# తెలంగాణాకు తీవ్ర నష్టం

- తెలంగాణా హక్కులకు విఘాతం కలిగితే సహించేది లేదు
- ప్రాజెక్టుల అప్పగింతను అడ్డుకుంటాం
- కేంద్రం పునరాలోచించాలి
- ప్రాజెక్టులపై పార్లమెంట్‌లో లేవనెత్తుతాం
- తెలంగాణా ప్రాజెక్టులను కే ఆర్ఎంబికి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ కేంద్ర జలశక్తి మంత్రి షెకావత్ ను బీఆర్ఎస్ పార్లమెంటరీ నేత కే కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో కలిసి లేఖ అందజేసిన బీఆర్ఎస్ పార్టీ ఎంపీల బృందం



కెరటం, న్యూఢిల్లీ, ఫిబ్రవరి 02 : కృష్ణా నదిపై ఉన్న రెండు కీలక ప్రాజెక్టులు శ్రీశైలం, నాగార్జునసాగర్ లను కాంగ్రెస్ ప్రభుత్వం కేఆర్ఎంబీకి అప్పగించడాన్ని వ్యతిరేకిస్తూ బీఆర్ఎస్ ఎంపీలు శుక్రవారం తీవ్ర నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం ఢిల్లీలో కేంద్ర జలశక్తిశాఖ మంత్రి గజేంద్రసింగ్ షెకావత్ ను పార్టీ పార్లమెంటరీ నేత కే. కేశవరావు, లోక్ సభా పక్ష నేత నామ నాగేశ్వరరావు నేతృత్వంలో ఎంపీల బృందం కలిసింది. ఈ సందర్భంగా తమకున్న అభ్యంతరాలను మిగతా 2లో..

## ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే హరీష్ రావుకు స్వాగతం

5వ పేజీలో..

## ఆల్ మేవా జిల్లా క్యాలెండర్ను ఆవిష్కరించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి

5వ పేజీలో..

## నేడు ఖమ్మంకు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక


5వ పేజీలో..



## సర్పంచులకు సన్మానం మెమొంటోలు అందజేత







**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 నేలకొండపల్లి :** నేలకొండపల్లి మండలంలోని 32 గ్రామపంచాయతీల సర్పంచులకు వారి పదవీకాలం ఐదు సంవత్సరాలకు పూర్తి చేసుకున్న సందర్భంగా శుక్రవారం స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అధికారులు ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ప్రతి సర్పంచ్ కు గుర్తుగా మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో కే జమలారీరెడ్డి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా సర్పంచులు ప్రజలందరి భాగస్వామ్యంతో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నారని ప్రశంసించారు. ప్రభుత్వ అధికారులకు సైతం అన్ని విధాన సహకరిస్తూ పరిపాలన వ్యవహారాలను చక్కబెట్టడం అభినందనీయమన్నారు. గ్రామ సర్పంచిగా ఐదేళ్లు పదవీ బాధ్యతలతో ప్రజలకు సేవ చేసే అవకాశం రావడం జీవితంలో తీపి గుర్తుగా మిగిలిపోతుందన్నారు. సర్పంచులకు రావాల్సిన పెండింగ్ బిల్లులను ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ వజ్జా రమ్య, ఎన్ఎస్పి డిఇ మన్మధరావు, మండల వ్యవసాయ అధికారిని దేశబోయిన అరుణకు మారి, ఎంపీఓ శివ, సూపరింటెం డెంట్ బండి భాస్కర్ రావు, ఐకెపి ఎపిఎం అశోక రాణి, ఈజీఎస్ ఏపీఓ ఆర్ సునీత, వివిధ శాఖల అధికారులు, సర్పంచులు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రతి ఒక్క గ్రాడ్యుయేట్ ఏమ్మెల్సి గ్రాడ్యుయేట్ ఓటు హక్కు కోసం ఓటు నమోదు చేసుకోవాలి అని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం పత్రిక ప్రకటన విడుదల చేశారు. బ్లాక్ మండల పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ బాధ్యత గా తీసుకొని పట్టభద్రులు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. ఈ నెల 6వ తేదీ తో గడువు ముగుస్తుండటంతో పట్ట భద్రులు త్వరగా ఓటు హక్కు నమోదు చేసుకోవాలి అని సూచించారు. తమ అమూల్యమైన ఓటును కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి వేసి సహకరించగరలని కోరారు.

# ప్రాజెక్టుల అప్పగింతతో తెలంగాణాకు తీవ్ర నష్టం

(మొదటిపేజీ తరువాయి..)

తెలియజేస్తూ కేంద్ర మంత్రి కి లేఖను అందజేశారు. తెలంగాణా లోని ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో తెలంగాణ ప్రజల హక్కులకు , తెలంగాణా రాష్ట్రానికి తీవ్ర నష్టం జరుగుతుందని, రాష్ట్ర రైతాంగానికి కూడా తీవ్ర నష్టం జరుగుతుందని తెలిపారు. ఈ విషయమై పార్లమెంట్ లో చర్చకు లెవనెత్తుతామని చెప్పారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలని కేంద్ర మంత్రిని కోరారు. కృష్ణా ట్రైబ్యునల్లో విచారణ పూర్తయ్యేవరకు ఇరు రాష్ట్రాలకు 50:50 పద్ధతిలో నీటి కేటాయింపులు ఉండేలా చూడాలని షెకావత్ ను కోరినట్లు ఈ సందర్భంగా నామ నాగేశ్వరరావు మీడియాకు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాలను కాపాడేందుకు పెద్ద ఎత్తున పోరాడుతామని చెప్పారు. జనవరి 27న కేంద్ర జలశక్తి శాఖ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక సమావేశంలో తెలంగాణా ప్రాజక్టులను కృష్ణా వాటర్ మేనేజ్మెంట్ బోర్డు కు అప్పగించాలని తీసుకున్న నిర్ణయం తెలంగాణ ప్రజలకు అమోదయోగ్యం కాదని నామ పేర్కొన్నారు. కొన్ని న్యాయబద్ద హక్కులు కోసం పట్టుబడుతున్న తెలంగాణా ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వ్యతిరేకిస్తున్నారని అన్నారు. ప్రభుత్వ నిర్ణయం తెలంగాణా ప్రజల అభిప్రాయాలకు విరుద్ధంగా ఉందని అన్నారు. ప్రాజెక్టులను కేఆర్ఎంబీ కి అప్పగించడానికి ఆపరేషనల్ ప్రోటోకాల్ ఖరారు చేయాలని, నీటి వాటాలు తేల్చాలని ఇప్పటికే తెలంగాణ కేంద్రానికి లేఖ రాసిందని గుర్తు చేశారు. విద్యుత్ ప్రాజక్టులను భౌగోళిక పద్ధతులు ద్వారా నియంత్రించాలని తెలంగాణా పట్టుబట్టిందని చెప్పారు. నాగార్జున సాగర్ ప్రాజెక్టుకు 264 టీఎంసీలు నీటిని సరఫరా చేసేందుకు శ్రీశైలం ప్రాజెక్టు మంజూరు చేయడం జరిగిందని, ట్రిబ్యునల్ అవార్డు ప్రకారం 830 అడుగులని పేర్కొన్నారు. దీని నుంచి సీడబ్ల్యుసీ ఆమోదించిన 34 టీఎంసీ మాత్రమే బయటి బేసిన్ కు మల్లింపులకు పరిమితమై ఉండేలా కట్టడి చేయాలని కేంద్ర మంత్రి కి ఇచ్చిన లేఖలో పేర్కొన్నట్లు నామ చెప్పారు. తాగునీటికి వినియోగిస్తున్న జలాలను 20 శాతంగానే పరిగణలోకి తీసుకోవాలని అన్నారు. క్యారీ ఓవర్ స్టోరేజీ కి అవకాశం ఇవ్వాలని, తెలంగాణా కు కేటాయించిన నీటిని అదే సంవత్సరం కాకుండా తదుపరి సంవత్సరం లో వాడుకునే అవకాశం ఉండాలని కేంద్ర మంత్రి ని కోరినట్లు తెలిపారు. సీడబ్ల్యుసీ అనుమతి లేని పక్షంలో బయటి బేసిన్ కు జలాలు తరలించే ప్రాజెక్టులకు ఎట్టి పరిస్థితుల్లోను అనుమతులు ఇవ్వకూడదని కేంద్ర మంత్రి ని కోరినట్లు చెప్పారు. తెలంగాణ షరతులన్నింటికి ఒప్పుకుంటేనే , ఆపరేషన్ ప్రోటోకాల్ పూర్తి అయితేనే ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని బోర్డు సమావేశంలో స్పష్టం చేయడం జరిగిందని తెలిపారు. ఎన్ఎస్పీ డ్యామ్ పై సీఆర్పీఎఫ్ బలగాలు అవసరం లేదని కేంద్ర మంత్రి కి అందజేసిన లేఖలో పేర్కొన్నట్లు నామ వివరించారు. ఏపీఆర్ ఏ సెక్షన్ 87 ప్రకారం జల వివాదాల ట్రిబ్యునల్ ఇచ్చిన అవార్డులకు సంబంధించి భారత ప్రభుత్వం నోటిఫై చేసిన ప్రాజెక్టులపై కే ఆర్ ఎంబీ అధికార పరిధిని కలిగి ఉంటుందని, ఇంకా తెలుగు రాష్ట్రాల మధ్య వాటాల విభజన జరగలేదని , షరతులకు లోబడి ప్రాజెక్టులను అప్పగించాలని తెలంగాణా భావిస్తుందని అన్నారు. తాము లేవనెత్తిన అంశాలను తీవ్రంగా పరిగణలోకి తీసుకుని, ఆలోచించాలని కేంద్ర మంత్రి కి స్పష్టం చేశామని కేశవరావు, నామ నాగేశ్వరరావు తెలిపారు. కేంద్ర మంత్రి ని కలిసిన బీఆర్ ఎస్ పార్టీ బృందంలో పార్టీ ఎంపీ లు జి. రంజిత్ రెడ్డి, బి. వెంకటేష్ నేత, బీ. లింగయ్య యాదవ్, ఆర్. సురేష్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ఆదివాసీల గుడిసెలను కూల్చివేయడం దుర్మార్గమైన చర్య

- **ఆదివాసీల గుడిసెలు కూల్చివేయడాన్ని ఖండించిన ఆదివాసి సంక్షేమ పరిషత్**

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం:** భద్రాచలం పట్టణ శివారు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఎటపాక మండలం రాజుపేట గ్రామంలో ప్రభుత్వ స్థలంలో గత రెండు సంవత్సరాలుగా స్థిర నివాసం ఏర్పరచుకున్న ఆదివాసి గుడిసెలను అధికారులు కూల్చివేయడం దుర్మార్గమైన చర్య అని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండించింది భూమిలేని ఇళ్ల స్థలాలు లేని నిరుపేద ఆదివాసీలు రాజుపేట లో గుడిసెలు వేసుకొని కూలి నాలి పనులు చేసుకుంటూ పూట కడుపుతో జీవిస్తుంటే గుడిసెలను అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో దొడ్డి దారిన దొంగతనంగా అక్రమంగా కూల్చివేయడాన్ని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు. సోయం. కామరాజు హేయమైన చర్యగా పేర్కొన్నారు. భద్రాచలం





పట్టణమంతా ప్రభుత్వ భూములే నని అదే ప్రభుత్వ భూములను గిరిజ నేతలు 1/70 చట్టానికి విరుద్ధంగా బహులాంతస్తులు నిర్మించుకుంటే వాళ్లని ఏమి చేయలేని అధికారులు అమాయక ఆదివాసీల పైన మాత్రం తమ ప్రతాపం చూపెడుతున్నారని మండిపడ్డారు రాజ్యాంగం పట్ల చిత్తశుద్ధి ఉంటే 1/70 పిసా చట్టం ప్రకారం ఏజెన్సీ ప్రాంతంలో వ్యాపారాలు చేయడానికి లేని అనుమతి బహులాంతస్తులకి ఎలా ఇచ్చారనీ తక్షణమే ప్రభుత్వ భూముల్లో నిర్మించుకున్నటు%శీ%న్న గిరిజ నేతురుల భవనాలను కూల్చివేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల అధ్యక్షులు. కురసం. రవి కారం. ఏసుబాబు. మిచ్చా. దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ, ఆహార సబ్సిడీలకు కోతలు

- **కార్పొరేట్ అనుకూల బడ్జెట్**
- **రైతు సంఘాల ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన**
- **దొడ్డిదారిన నల్ల చట్టాలు అమలకు ప్రయత్నం**
- **తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు**

**వైరా, కెరటం న్యూస్ ప్రతినిధి**

కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్లో గురువారం ప్రవేశపెట్టిన బడ్జెట్ లో సామాన్య పేదలు, రైతులకు సంబంధించిన సబ్సిడీ లకు కోతలు విధించడాన్ని నిరసిస్తూ శుక్రవారం వైరా బస్టాండ్ సెంటర్లో తెలంగాణ రైతు సంఘం, రైతు కూలీ సంఘం, తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం, ఆధ్వర్యంలో బడ్జెట్ ప్రతులను దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు మాట్లాడుతూ ముఖ్యమైన ఎరువులు సబ్సిడీ గత బడ్జెట్ కంటే 22. 894 కోట్ల రూపాయలు, యూరియా సబ్సిడీ 12.100 కోట్ల రూపాయలు పంటల బీమా 400 కోట్ల రూపాయలు , ఆహార సబ్సిడీ 7.182 కోట్ల రూపాయలు తగ్గించింది అని అన్నారు, మరోవైపు కార్పొరేట్ సంస్థలు వ్యవసాయ రంగంలో దొడ్డిదారిన ప్రవేశం చేసేందుకు బడ్జెట్ అనుకూలంగా ఉందని అన్ని వర్గాల ప్రజలు బడ్జెట్ ను వ్యతిరేకించాలని కోరారు, రైతు కూలీ సంఘం జిల్లా



నాయకులు కె అర్జున్ రావు మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి హామీ పథకం కు అధిక నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం నాయకులు పైడిపల్లి సాంబశివరావు, పారుపల్లి కృష్ణారావు, కురుగుంట్ల శ్రీనివాసరావు, సంక్రాంతి నర్సయ్య, యనమద్ది రామకృష్ణ, వడ్లమూడి మధు, సిఐటియు నాయకులు తోట నాగేశ్వరరావు, మహేష్, చిట్టోజ్ నాగేశ్వరరావు, ఏఐటీయూసీ నాయకులు గారపాటి అశోక్, ఇఫ్ట్ నాయకులు యల్లదండి బాబు, శిరీష తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి: సీఐటీయూ

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** ఫిబ్రవరి 16వ తేదీన జరుగు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని రైల్వే కాంట్రాక్ట్ కార్మికులు మధిర స్టేషన్ మాస్టర్ కే సుధీర్ బాబు, ఎం. పద్మారావుకి సమ్మె నోటీసును కార్మికుల అందించడం జరిగింది. ఈ సందర్భంగా సీఐటీయూ రాష్ట్ర కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మాట్లాడుతూ.. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా, కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల వ్యతిరేక విధానాలకు నిరసనగా జాయింట్ ప్లాట్ ఫాం ఆఫ్ ట్రేడ్ యూనియన్స్ (ఐఎన్టియుసి - ఏఐటియుసి - సిఐటియు - హెచ్ఎంఎస్ - ఐఎఫియు - ఐవ్యు. - ఐఎఫ్ఎయు టీఆర్ఎస్ కెవి - టిఎన్టియుసి - ఎఐయుటియుసి) వంటి కార్మిక సంఘాలు, వివిధ రంగాల ఉద్యోగ సంఘాలు, అఖిల భారత ఫెడరేషన్లు మరియు సంయుక్త కిసాన్ మోర్చా (రైతు-వ్యవసాయ కార్మిక సంఘాల ఐక్యవేదిక) 2024 ఫిబ్రవరి 16న అఖిల భారత స్థాయిలో పారిశ్రామిక / సెక్టోరల్ సమ్మెతో పాటు గ్రామీణబంద్ పాటించాలని నిర్ణయించాయి. సౌత్ సెంట్రల్ రైల్వేలో కూడా కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, బోనస్, కార్మిక చట్టాలు అమలు చేయడంలేదు. అందువల్ల వీటి పరిష్కారం కొరకు కూడా సమ్మె చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. కావున పారిశ్రామిక వివాదాల చట్టం 1947 సెక్షన్ 22, సబ్సెక్షన్ (1) అనుసరించి 2024 ఫిబ్రవరి 16న జరుగనున్న దేశవ్యాపిత సమ్మెలో సౌత్ సెంట్రల్ రైల్వేలోని అన్ని విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులందరూ పాల్గొంటున్నారని ఈ



సమ్మె నోటీసు ద్వారా తమకు తెలియజేస్తున్నామని తెలిపారు. కనీస వేతనంనెలకు రూ.26,000/-లు చెల్లించాలి. కనీస పెన్షన్ రూ? 10000/- ఇవ్వాలి. ధరల పెరుగుదల అరికట్టాలి. ఆహార వస్తువులు మరియు నిత్యావసరాలపై జిఎస్టిని ఉపసంహరించాలి. పెట్రోల్, డీజిల్, కిరోసిన్, వంట గ్యాస్పై కేంద్ర పన్నులు గణనీయంగా తగ్గించాలి. 4 కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్- విద్యుత్ సవరణ బిల్లు -2022, హిట్ %&% రన్ కు డ్రైవర్లకు కఠిన శిక్షలు వేసే సెక్షన్లు రద్దుచేయాలి. రైల్వేలతో సహా ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేయరాదు. నేషనల్ మానిటైజేషన్ పైప్ రద్దు చేయాలి. 2022 నుండి పెండింగ్ లో వున్న కనీస వేతనా జి. ఒని సవరించాలి. ఇఎస్ఐ. బోనస్, పి. యఫ్ లపై వున్న సీలింగ్ లను ఎత్తి వేయాలి. కాంట్రాక్టు వ్యవస్థను రద్దు చేసి ఇప్పుడున్న కాంట్రాక్ట్ కార్మికులందరినీ రెగ్యులర్ చేయాలి. అట్టడుగు వర్గాలపై అణచివేతను అరికట్టాలి. సామాజిక న్యాయాన్ని కాపాడాలి. ఉద్యమకారులపై నిర్బంధాన్ని ఆపాలి. కేసులు ఎత్తివేయాలి. అందరికీ సార్వత్రిక నాణ్యమైన ఆరోగ్యం, విద్యను అందించడం, జాతీయ విద్యా విధానం (ఎన్ఇపి) 2022ను రద్దు చేయాలి. ఎంజిఎన్ఆర్ఇజి స్కీమును విస్తరించి పని రోజులను 200కు పెంచాలి- రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న కాంట్రాక్టర్లపై చర్యలు తీసుకోవాలి. చట్టాలు పాటించని కాంట్రాక్టర్లను బ్లాక్ లిస్టో పెట్టాలి. కాంట్రాక్టు కార్మికులందరికీ అపాయింట్మెంట్ లెటర్స్ ( నియామక పత్రాలు) ఇవ్వాలి. రైల్వే యాజమాన్యం ద్వారా కాంట్రాక్టు కార్మికులందరికీ సరైన గుర్తింపు కార్డులివ్వాలి.కాంట్రాక్టు కార్మికులందరికీ కనీస వేతనాలు చెల్లించాలి. సమాన పనికి సమాన వేతనాలు బోనస్ చెల్లించాలి..జీతాలు ప్రతీనెలా 7వ తేదీలోపు చెల్లించాలి. రైల్వే యాజమాన్యమే జీతాలు చెల్లించే బాధ్యత తీసుకోవాలి.'

**పేస్లిప్పులు** : ప్రతినెలా వేతన వివరాలు తెలిపే పేస్లిప్పులను కాంట్రాక్టు కార్మికులందరికీ ఇవ్వాలి. కాంట్రాక్టర్ యొక్క సంతకంతో పాటు రైల్వే అధికారులు కౌంటర్ సంతకం ఖచ్చితంగా చేసి ఇవ్వాలి. అక్రమంగా జీతాల్లో కోతలు విధించరాదు. అక్రమ పద్ధతులు, కార్మిక వ్యతిరేక చర్యలు చేపడుతున్న కాంట్రాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలి. చట్ట ప్రకారంగా కాంట్రాక్టు కార్మికులందరికీ పి.ఎఫ్, ఈ.ఎస్.ఐ, సెలవులు, బోనస్, వర్క్మెన్ కాంపెన్ సేషన్ (ప్రమాదాలు జరిగితే ఇచ్చే నష్టపరిహారం), ప్రసూతి సెలవులు తదితర సాంఘిక భద్రతా సౌకర్యాలు కల్పించాలి. కాంట్రాక్టర్లు మారినా కార్మికులందరినీ కొనసాగించాలి. కార్మికులనెవరినీ తొలగించరాదు. కాంట్రాక్టు కార్మికులందరికీ భద్రతా సౌకర్యాలు కల్పించాలి.ట్రాక్ మైంటినెన్స్ కాంట్రాక్టు కార్మికులకు స్కిల్డ్ వేతనాలు, పి.ఎఫ్, ఇఎస్ఐ బోనస్ అమలు చేయాలి.గూడ్స్, షెడ్స్, వర్క్షాపులు తదితర చోట్ల పనిచేస్తున్న కార్మికులందరికీ సరైన ఆరోగ్యకరమైన పరిస్థితులు కల్పించాలి. తాగు నీరు, మరుగుదొడ్లు, విశ్రాంతి గదులు తదితర వాటిని కల్పించాలి.పార్సిల్ హమాలీలను రైల్వే కార్మికులుగా గుర్తించాలి.పని ప్రదేశంలో మహిళలపై లైంగిక వేధింపు చర్యలకు పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలి. లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2005ను ఖచ్చితంగా అమలుపరచాలి. అంతర్గత కంప్లైయింట్ కమిటీలను ఏర్పాటు చేయాలి. కాంట్రాక్టు కార్మికుల సర్వీసును 60 సంవత్సరాల వరకు కొనసాగించాలి. ఈ. కో రైల్వే, ద.మ రైల్వేలో టెండర్ అగ్రిమెంట్లో కాంట్రాక్టు కార్మికుల వయస్సు 50 సం॥ల పరిమితిని విధించిన రైల్వే ఆర్డర్స్ ను వెంటనే పసంహరించుకోవాలి. 23) రైల్వేలో లోకో, ఆపరేటింగ్, బాక్స్ బోయ్స్, లోడింగ్, అన్లోడింగ్, టిఎస్ఎస్, ఓహెచ్ఇ, ట్రాక్, క్రూ, వర్క్షాప్స్, హాస్పిటల్స్, రైల్వే స్టేషన్స్, కోచ్ క్లీనింగ్, ఓబిహెచ్ఎస్, లోకో షెడ్స్ తదితర అన్ని విభాగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలుచేయాలి..సీఐటీయూ నాయకులు పడకండి మురళి వడ్రాణపు మధు జి. వెంకటేశ్వర్లు జీ.కృష్ణవేణి, జి.మెరి జి. జ్యోతి ఆర్.మేరీ ఎస్. జయమ్మ సిహెచ్. లాలమ్మ,కే.దివ్య, మోహన్ రావు,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా 19వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**మధిర, కెరటం న్యూస్:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం 19 ఆవిర్భావ దినోత్సవ వేడుకలను దేశినేనిపాలెం గ్రామ పంచాయితీ నందు మండల పరిషత్ అభివృద్ధి అధికారి షేక్ సిలార్ సాహెబ్ ఆధ్వర్యంలో పని ప్రదేశంలో ఉపాధిహామీ కూలీలతో కలిసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలకు మరియు సిబ్బందికి స్వీట్స్ పంచి శుభాకాంక్షలు తెలియజేసారు.ఈ కార్యక్రమంలో ఏపీఓ జానకిరామి రెడ్డి, ఇంచార్జ్ జె ఇ ఆవుల సంతోష్ కుమార్, పంచాయితీ కార్యదర్శి షేక్ ఖాజా మొహిద్దీన్, ఫీల్డ్ అసిస్టెంట్ ప్రమీల లు పాల్గొన్నారు.

## టిపిటిఎఫ్ ద్వితీయ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయండి

- జిల్లా అధ్యక్షులు బి రాజు

**కెరటం న్యూస్ ఫిబ్రవరి 2 దుమ్ముగూడెం:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యకు గత కొన్ని సంవత్సరాలుగా సరిపడా నిధులు కేటాయింపులు చేయడం లేదని, ప్రతి సంవత్సరం కేటాయింపులు తగ్గిస్తున్నారని, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం 2.5 శాతం రాష్ట్రప్రభుత్వం 6.57 శాతం మాత్రమే నిధులు కేటాయించిందని, విద్యను ఒక ప్రాధాన్యత లేని రంగంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పరిగణిస్తున్నాయని తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ (టి పి టి ఎఫ్) జిల్లా నాయకులు బుటారి రాజు అన్నారు. ఫిబ్రవరి 11, 12 తేదీలలో ఖమ్మంలో నిర్వహించే రాష్ట్రస్థాయి ద్వితీయ విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలని కోరుతూ ఆ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులను కలుసుకొని ఆహ్వాని%శీ%చారు ఈ సందర్భంగా బుటారి రాజు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ యాజమాన్యంలో 26076 పాఠశాలలు ఉండగా, 6678 సింగిల్ టీచర్ బడులు, ఏడు వేల బడులలో ఐదు తరగతులకు గాను ఒకటే గది ఉన్నదని, ఉపాధ్యాయులు సరిపడా లేక పర్యవేక్షణ అధికారులు లేక విద్యారంగం నష్టపోతున్నదని, రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది బాల బాలికలకు రాజ్యాంగం ప్రకారం ఎలాంటి వివక్షతకు తావు




ఇవ్వకుండా సమానమైన, నాణ్యమైన విద్యను అందించాలని డిమాండ్ చేశారు.మొదటిరోజు ఆరంభ సమావేశానికి ముఖ్యఅతిథిగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, ప్రొ.జగ్ మోహన్ సింగ్, ప్రొఫెసర్ కె.లక్ష్మీనారాయణ విశిష్ట అతిథులుగా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, దనసరి సీతక్క ప్రొ.జి.హరగోపాల్, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం, ఖమ్మం జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ విద్యాశాఖ కమిషనర్ ఏ. శ్రీదేవసేన, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి, వి.మనోహర్రాజు, ఎం.రవీందర్, టి.రమేష్, బి.సంధ్య, విమలక్క వక్తలుగా బుర్ర రమేష్, ప్రొ.కోదండరాం, ఇల్లందు మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య లు హాజరవుతారని, రెండవ రోజు వక్తలుగా ఏ.నరసింహారెడ్డి, ప్రొ. కాసిం, చందనా చక్రవర్తి, ఎన్.వేణుగోపాల్, పి.ప్రసాద్, వై.అశోక్ కుమార్, తదితరులు హాజరవుతారని తెలిపారు. ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో హాజరై మహాసభలను విజయవంతం చేయాలని బుటారి రాజు కోరారు. కేజీబీవీ దుమ్ముగూడెం పాఠశాలలో రాష్ట్ర మహాసభల బ్యానర్లు వాల్ పోస్టర్లు శుక్రవారం ఆవిష్కరించారు. ఈ క్రమంలో మండల ప్రధాన కార్యదర్శి బి రవి మండల కార్యదర్శులు ఎల్ భాస్కర్ ,జె బద్రు మరియు కేజీబీవీ ఎస్ ఓ, పీజీసీఆర్టీలు, సి ఆర్ టి లు తదితరులు పాల్గొన్నారు.

# పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా గ్రామీణ క్రీడాకారులకు ప్రోత్సాహం

- ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించాం
- పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో తుంబూరు దయాకర్ రెడ్డి







**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గ్రామీణ క్రీడాకారుల్లోని ప్రతిభ వెలికితీసేందుకు పీఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుందని, ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అన్ని గ్రామాల్లోని గ్రామీణ క్రీడాకారులకు వాలీబాల్, క్రికెట్ కిట్లను అందించడం జరిగిందని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని కరుణగిరిలో పీఎస్ఆర్ యూత్ నాయకుడు ఏనుగు మహేష్ ఆధ్వర్యంలో పీఎస్ఆర్ క్రికెట్ టోర్నమెంట్ పేరిట పాలేరు నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలు శుక్రవారం ప్రారంభమయ్యాయి. ఈ పోటీలను దయాకర్ రెడ్డి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభా కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ క్రీడాలపై మక్కువ, మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మీద అభిమానంతో క్రీడలను ప్రోత్సాహించాలనే సద్దుదేశ్యంతో పోటీలకు శ్రీకారం చుట్టిన ఏనుగు మహేష్ ను ప్రత్యేకంగా అభినందించారు. పీఎస్ఆర్ ట్రస్ట్ ద్వారా భవిష్యత్తులోనూ క్రీడాకారులకు మరిన్ని సౌకర్యాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. మంత్రి పొంగులేటి కూడా తనవంతు క్రీడాకారులకు సహాయ సహకారాలను అందిస్తారని తెలిపారు. పోటీలో పాల్గొన్న క్రీడాకారులందరూ క్రీడాస్ఫూర్తి చాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీ వై ఎస్ ఓ తుంబూరు సునీల్ రెడ్డి, ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు కూరపాటి ప్రదీప్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వానికి పాలాభిషేకం





**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకము 19వ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు , పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క ఉపాధి హామీ ఉద్యోగులకు పే స్కేలు వర్తింపచేస్తున్నట్లు ప్రకటించిన సందర్భంగా మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు మొండెం లలిత, ఎమ్ పి డి ఓ సిలార్ సాహెబ్, ఎమ్ ఇ ఓ ప్రభాకర్, మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పులిబండ్ల చిట్టి బాబు, నిడమానూరి వంశీ, దారా బాలరాజు, ఆవుల శ్రీను, మొండితోక సుధాకర్, సంగయ్య ఆధ్వర్యంలో గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఎనముల రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు, పంచాయితీ రాజ్ మరియు గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి వర్యులు దనసరి సీతక్క చిత్ర పటానికి ఉపాధిహామీ సిబ్బంది అందరూ కలిసి పాలభిషేకం చేసి, కేక్ కట్ చేసి ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా ఉపాధిహామీ పథకం జె. ఏ సి ప్రధాన కార్యదర్శి ఆవుల సంతోష్ కుమార్, జె ఏ సి నేతలు గద్దల భాస్కర్, అదుర్తి రమేష్, చారి, వేల్పుల ముత్తయ్య, జానకి రామిరెడ్డి, ఉద్యోగులు కృష్ణ కుమారి, నాగేశ్వర్రావు, ప్రసన్న, గిరీష్, సుజాత మరియు మధిర మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మధిర నియోజకవర్గంలో ఐదు మండలాలు ముదిగొండ, చింతకాని, బోనకల్, మధిర,ఎర్రుపాలెం మండలాల ఉపాధిహామీ ఉద్యోగులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## మతాల పేరుతో దేశంలో అల్లర్లు: సిపిఐ



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** దేశాన్ని మతాల పేరుతో అల్లర్లు సృష్టించి విభేదాలు సృష్టించుతూ దేశాన్ని ముక్కలుగా చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ విశ్వహిందూ పరిషత్ కేవలం అధికారం కోసం పార్లమెంట్ ఎన్నికలలో దృష్టిలో పెట్టుకొని ఇష్టం వచ్చినట్టు మంత్రులు ప్రజాప్రతినిధులు మాట్లాడుతున్నారని పొద్దున లేసి రెచ్చగొట్టకపోతే ఉండలేరని అందుకే ఇప్పుడు ఎన్ఆర్సి సి ఏ ఏ హిజాబ్ ఇలాంటి తర పై తెస్తున్నారని దేశంలో మణిపూర్ అల్లర్లు ఒక పథకం ప్రకారం గా బిజెపి సృష్టించిందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ సలాం తీవ్రంగా విమర్శించారు ఈరోజు స్థానిక త్రీ టౌన్ లో కిరాణం జాగీర్ మర్చంట్ హాల్ లో జెట్టి కృష్ణ అధ్యక్షన 3 టౌన్ ముఖ్యుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో సల%శీ% మాట్లాడుతూ ప్రజలందరూ ప్రతి ఒక్కరూ దేశాన్ని మతం మాదం నుంచి కాపాడాల్సిన అవసరం ఉందని అన్నారు సిపిఐ త్రీ టౌన్ కార్యదర్శి నూనె శశిధర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు తక్షణమే నిలబెట్టుకోవాలని దీర్ఘకాలికంగా ఉన్న సమస్యలపై దృష్టి పెట్టాలని ఖమ్మం కార్పొరేషన్ పరిధిలో అనేక సమస్యలు ఉన్నాయని ప్రధానంగా ట్రాఫిక్ సమస్య పట్టి ఏడుస్తుందని కార్మికులు ఉన్న 3 టౌన్ ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటూ లేదని తీటాను ప్రాంతం అభివృద్ధికి నోచుకుంటూ లేదని త్రీ టౌన్ ప్రాంతం అభివృద్ధికి ప్రత్యేక నిధులు కేటాయించి దృష్టి పెట్టాలని శశిధర్ డిమాండ్ చేశారు ఈ సమావేశంలో భూక్య రవీందర్ నాయక్, బొల్లెపల్లి సత్యనారాయణ, ఎన్ కుమార్, డి సురేష్ నాయక్, బాలకృష్ణ, అహ్మద్ షరీఫ్, భాష భాయ్, సురేష్, చెర్ర వెంకన్న, నక్క లింగయ్య, చింతల శ్రీశైలం, తేజ తదితరులు పాల్గొన్నారు.

## సీఐ శ్రీ హరికి శుభాకాంక్షల వెల్లువ



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్:** నూతనంగా వచ్చి పదవి బాధ్యతలు స్వీకరించిన రఘునాథపాలెం మండలం "సీ ఐ శ్రీహరి "ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన కోయచలక రేగులచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు యండపల్లి సత్యం, చెరుకూరి పూర్ణచందర్రావు, చెరుకూరి సీతారాములు, మాధంశెట్టి సీతారాములు, మాధంశెట్టి హనుమాంతరావు చేరకూరి, ముత్తయ్య, చెరుకూరి, కృష్ణ రావు, విశ్వనాధం పాల్గొన్నారు.

## రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలను అభినందించిన కలెక్టర్ వి.పి.గౌతమ్



**ఖమ్మం, ఫిబ్రవరి 2 కెరటం న్యూస్ :** దక్షిణ భారత బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకున్న రెజొనెన్స్ శ్రీనగర్ విద్యార్థినిలను జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అభినందించారు. స్థానిక శ్రీనగర్ కాలనీలో గల రెజొనెన్స్ స్కూల్లో 9వ తరగతి చదువుతున్న విద్యార్థినిలు డి. శ్రీవల్లి, జి.గాయత్రి దక్షిణ భారత స్థాయిలో జరిగిన బాలల వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రతిభ చూపించి సౌత్ ఇండియా వైజ్ఞానిక ప్రదర్శనలో తృతీయ స్థానం కైవసం చేసుకొని జాతీయ స్థాయి బాలల వైజ్ఞానిక ప్రదర్శనకు పోటీలో నిలచిన సందర్భంగా వారిని కలెక్టర్ ప్రతిభతో రాణించాలని తెలిపారు.

## స్టాఫ్ నర్స్ దంపతులకు సన్మానం



**రఘునాథ పాలెం, కెరటం న్యూస్ ప్రతినిధి:** కోయిచలక గ్రామానికి చెందిన నీరు పేద కుటుంబానికి చెందిన బలుసుపాటి సుజాత ఎంపీటీసీఇండిపెండెంట్ గా విజయం సాధించి నది అదే పట్టుదలతో కాంగ్రెస్ ప్రభుత్వంలో తొలి "స్టాఫ్ నర్స్" గా ఉద్యోగానికి సెలెక్ట్ అయిన ఈ శుభ సందర్భంలో బలుసుపాటి నాగేశ్వరావు, సుజాత దం పతులను శాలువతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపినారు కోయచలక, రేగులచలక కాంగ్రెస్ పార్టీ నాయకులు, యండపల్లి. సత్యం,ఉపసర్పంచ్ చెరుకూరి పూర్ణచంద్రావు, తోట పుల్లయ్య మాధంశెట్టి సీతారాములు, మేళ్లచెరువు రాంప్రసాద్, మాధంశెట్టి హనుమాంతరావు యండపల్లి వెంకటేష్. జగన్మోహనరావుచెరుకూరి కృష్ణ రావు అమరం అప్పారావు బలుసుపాటి శేషయ్య మేడి అయోధ్య బలుసుపాటి రాము గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొని అభినందనలు తెలిపినారు.

# ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే హరీష్ రావుకు స్వాగతం





**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, సిద్దిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావులు భద్రాచలం వెడుతున్న సందర్భంగా మార్గమధ్యంలో ఇల్లందు, బూర్గంపాడులలో బీఆర్ఎస్ ప్రముఖులు ఘన స్వాగతం పలికారు. భద్రాది కొత్తగూడెం జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగల రాజేందర్ ఇల్లందులో వారికి స్వాగతం పలికి తన ఇంటికి ఆహ్వానించారు. రాజేందర్ ఇంట్లో రవిచంద్ర, హరీష్ రావులు అల్పాహారం తీసుకుని తేనీరు సేవించారు, ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులు ఫోటోలు దిగారు. ఆ తర్వాత బూర్గంపాడు మండలం లక్ష్మీపురం చేరుకున్న ఎంపీ వద్దిరాజు, ఎమ్మెల్యే తన్నీరులకు బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు, బీఆర్ఎస్ ప్రముఖులు కోనేరు సత్యనారాయణ (చిన్ని), స్థానిక జెడ్పీటీసీ శ్రీలతా రెడ్డి, ఆమె కొండారెడ్డి తదితరులు స్వాగతం చెప్పారు. హరీష్ రావుకు శ్రీలతారెడ్డి, కొండారెడ్డిలు పుష్పగుచ్ఛమిచ్చి, శాలువాతో సత్కరించారు.

## ఎంపీ నామాని కలసిన మధిర ప్రజాప్రతినిధులు బిఆర్ఎస్ నాయకులు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** బిఆర్ఎస్ లోకసభా పక్షనేత ఎం పి నామా నాగేశ్వరావుని ఢిల్లీ లో ఆయన నివాసంలో మధిర బి ఆర్ ఎస్ ప్రజాప్రతినిధులు నాయకుల బృందం మూడు రోజుల పర్యటన నిమిత్తం వచ్చిన వారికి అల్పాహారం ఏర్పాటు చేసి, వారితో కొంత సమయం ఇష్టాగోష్టి నిర్వహించి సమస్యలు ,అభివృద్ధి మరియు రాజకీయాలపై ఆసక్తికరమైన చర్చ జరిపారు. ఈ సందర్భంగా రాబోయే రోజుల్లో కూడా ఇదేవిధంగా ఖమ్మం పార్లమెంట్ నియోజకవర్గం ప్రజలకు మరియు మీకు అందుబాటులో వుంటూ, అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఢిల్లీకి పర్యటన ఏర్పాటు చేసి ఇంత విలువైన సమయం వెచ్చి%శీ%చిన బి ఆర్ ఎస్ లోకసభ పక్షనేత నామా కి వచ్చిన ప్రజాప్రతినిధులు మరియు నాయకుల బృందం హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియచేశారు.

## ఆల్ మేవా జిల్లా క్యాలెండర్ను ఆవిష్కరించిన రెవిన్యూ మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ, హౌసింగ్, సమాచార శాఖామాత్యులు శ్రీ పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు వారి నివాసం లో ఆల్ మైనారిటీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా క్యాలెండరు ను అవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి గారు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమం మరియు సమస్యల పరిష్కారానికి ఈ ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ఉద్యోగ,ఉపాధ్యాయ,కార్మికులు ఈ ప్రభుత్వానికి ఎంతో అండగా ఉన్నారని ఈ ప్రభుత్వం ఏర్పడడానికి సహకరించారని, ప్రభుత్వ ఉద్యోగులు క్రమశిక్షణతో,నిజాయితీగా పని చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి క్యాంపు కార్యాలయ ఇంచార్జి తుంబురు దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ మైనారిటీ నాయకులూ షైక్ జిలాని, ఆల్ మేవా జిల్లా అధ్యక్షులు షైక్ యాకూబ్ పాషా, గౌరవ అధ్యక్షులు నయీమ్ పాషా, రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి జమీరుద్దీన్,వైస్ ప్రెసిడెంట్స్ సాదిక్ అలీ, ఎం.ఏ గఫుర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఖాజామొయినుద్దీన్, జాయింట్ సెక్రెటరీస్ షైక్ మౌలాన్కర్, షైక్ మదార్, జానీ పాషా, రియాజ్ అహ్మద్, బషీర్, పాషా మరియు కాంగ్రెస్ మైనారిటీ నాయకులూ కరీమ్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవితాన్ని దేవునికి సమర్పించాలి

**మధిర (ఎర్రుపాలెం), కెరటం న్యూస్ ప్రతినిధి**
ఎర్రుపాలెం మండలం లోని అయ్యవారిగూడెం గ్రామంలో ప్రముఖ క్రైస్తవ పుణ్యక్షేత్రం రక్షణ గిరి తిరుణాలలో భాగంగా భారత్ మిత్ర సంపాదకులు హైదరాబాద్ కు చెందిన రెవరెండ్ ఫాదర్ కస్పర్ చాట్ల గారిచే జపమాల, దివ్య పూజా బలి, దివ్యసప్రసాద ఆరాధన జరిగింది రెవరెండ్ ఫాదర్ దైవ సందేశం ఇస్తూ మానవుల యొక్క జీవితాలను దేవునికి సమర్పించాలని, ప్రతి ఒక్కరూ మానవత జీవితాన్ని కలిగి జీవించాలని, సహృదయం కలిగి ఉండాలని తోటి వారికి సహాయ సహకారాలు అందించాలని సందేశం ఇచ్చారు, సాయంత్రం ఖమ్మం, ఎన్టీఆర్ జిల్లా స్థాయిలో గ్రూప్ డాన్స్ పోటీలు నిర్వహించారు, రేపు విశాఖ అగ్ర పీఠం సుపీరియర్ మరియు డైరెక్టర్ రెవరెండ్ ఫాదర్ వి.సి మరియదాసు గారికి ఘన స్వాగతం పలుకుతూ, రక్షణ గిరి నాథుని స్వరూపం



గ్రామం బస్టాండ్ సెంటర్ నుండి రక్షణ గిరి వరకు కలకోట డప్పు కళాకారుల విన్యాసాలతో గొప్ప ఊరేగింపు, కొండపై చంద్రు గుండు విచారణ గురువులు రమేష్ కిన్నెర గారిచే ప్రత్యేక స్తుతి ప్రార్థనలు, ఆరాధన నిర్వహణ, తదనంతరం స్వస్థత వరం కలిగిన అభి శక్తులు వి.సి మరియదాసు మరియు అభిషేకం పొందిన పలువురు గురువులచే కొండపై పండగ పర్వదిన సందర్భంగా భక్తుల కొరకు మరియు దేశ క్షేమాభివృద్ధి కొరకు ప్రత్యేక స్తుతి, స్వస్థత ప్రార్ధనలు ,దివ్య బలి పూజ అయ్యవారిగూడెం గాయక బృందంచే నిర్వాహణ కాబట్టి



భక్తులందరూ పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొని మరియు ఆశీర్వాదములు పొందాలని ఫాదర్ సూరేపల్లి ఐజాక్ తెలిపారు, పూజ అనంతరం రక్షణ గిరి కళావేదిక దగ్గర విభిన్న నృత్య ప్రదర్శనలు కలవు, వచ్చిన భక్తులందరికీ మొక్కులు చెల్లించుటకు తలనీనాలు అర్పించుటకు, స్నానాలకు గదులు, భోజనశాలలు, మంచినీటి వసతి, సౌకర్యాలు అన్ని కలవు అని, భోజనశాల వద్ద అయ్యవారిగూడెం గ్రామ సర్పంచ్ గోస్ రామారావు వితరణతో వచ్చిన భక్తులకు అన్నదానం నిర్వహిస్తున్నట్లు డైరెక్టర్ ఫాదర్ ఐజక్ సూరేపల్లి తెలిపారు.

## తెలంగాణాలో కరెంటు వినియోగదారులకు ప్రభుత్వం కీలక ప్రకటన!




**కెరటం న్యూస్ ఖమ్మం :** తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్తూ వినియోగదారులకు విద్యుత్తు శాఖ ఒక కీలక ప్రకటన చేసింది. ఇక నుండి మీటర్లకు ఫోన్ నెంబర్ని లింక్ చేసుకోవాలట! అలా లింక్ చేసుకోవడం వల్ల పవర్ ఎప్పుడు కట్ అవుతుంది, ఎప్పుడు తిరిగి పవర్ వస్తుంది అనేది మీకు ముందుగా మెసేజి ద్వారా సమాచారం అందుతుంది. అంతే కాకుండా మీ నెలవారీ కరెంటు బిల్లు వివరాలను కూడా ఈ మెసేజి ద్వారా తెలుసుకోవచ్చు. మీ ఫోన్ నంబర్లను లింక్ చెయ్యడానికి tssouthernpower.comఅనే వెబ్ సైట్ ని సందర్శించాలని విద్యుత్తు శాఖ అధికారులు చెప్పుకొచ్చారు. లేదా మీ ఇంటికి కరెంటు బిల్ తీసేవారు వచ్చినప్పుడు అతనికి మీ ఫోన్ నెంబర్ ఇవ్వొచ్చుఈ ప్రక్రియ ని చూసినప్పుడు మనకి అర్థం అవుతుంది ఏమిటంటే రాబోయ్యే రోజుల్లో కరెంటు కోతలు విపరీతంగా ఉంటాయి అని ప్రభుత్వం ఈ సందేశం ద్వారా చెప్పకనే చెప్తుంది. గత ప్రభుత్వంలో ఎప్పుడో ఒకసారి కరెంటు కోత ఉండేది. కానీ ఇప్పుడు కరెంటు కోత లేని సమయం కోసం తెలంగాణ ప్రజలు ఎదురు చూడాల్సి వచ్చే పరిస్థితి ఏర్పడింది. కేవలం రెండు నెలలు మాత్రమే గడిచింది, ఇలాంటివి ఇంకా 5 సంవత్సరాలు జనాలు ఎదురుకకోవాలి.

## నేడు ఖమ్మంకు ఎంపీ నామ నాగేశ్వరరావు రాక

### దిశ ఖమ్మం జిల్లా కమిటీ సమావేశంలో పాల్గొననున్న ఎంపీ నామ



**ఖమ్మం, ఫిబ్రవరి 02, కెరటం న్యూస్:** బి.ఆర్.ఎస్ లోక్ సభాపక్ష నాయకులు , ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శనివారం నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో విస్తృతంగా పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా ఉదయం కొత్తగూడెం లో జరిగే బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో పాల్గొని, పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం చేస్తారు. కార్యకర్తలకు దిశా నిర్దేశం చేస్తారు. ఖమ్మం జిల్లా దిశ కమిటీ సమావేశానికి ఎంపీ నామ శనివారం జరిగే ఖమ్మం జిల్లా దిశ కమిటీ సమావేశంలో కమిటీ చైర్మన్ ఎంపీ నామ నాగేశ్వరరావు పాల్గొని, వివిధ కేంద్ర ప్రభుత్వ పథకాలు అమలు తీరుపై శాఖల వారీగా సమీక్షిస్తారు. మధ్యాహ్నం 3 గంటలకు వివిపాలెం సమీపంలోని ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జరిగే ఈ సమావేశానికి నామినేటెడ్ సభ్యులు, ఎంపీపీ లు, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు ఆయా శాఖలకు సంబంధించిన సమగ్ర వివరాలతో సకాలంలో సమావేశానికి హాజరు కావాలని నామ నాగేశ్వరరావు కోరారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీకి పట్టభద్రులందరు ఈ నెల 6లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలి

**కెరటం న్యూస్ ఖమ్మం , ఫిబ్రవరి 2:** పట్టభద్రుల ఎమ్మెల్సీకి పట్టభద్రులందరు ఈ నెల 6 లోగా ఓటర్లుగా నమోదు చేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు. శుక్రవారం నూతన కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో ఎమ్మెల్సీ, పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధత పై కలెక్టర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో ఓటరు జాబితా సవరణ ఉంటుందని, ఎమ్మెల్సీ ఎన్నికలకు ఓటరు జాబితా మొదటి నుండి రూపకల్పన చేయాల్సి ఉంటుందని అన్నారు. ఫారం-18 ద్వారా ఆన్లైన్, ఆఫ్ లైన్ ద్వారా నమోదు చేసుకోవచ్చన్నారు. ఈ నెల 24న డ్రాఫ్ట్ రోల్స్ ప్రదర్శించి, మార్చి 14 వరకు అభ్యంతరాలు స్వీకరిస్తామని, మార్చి 29న అభ్యంతరాలు పరిష్కరించి, ఏప్రిల్ 4 న ఎమ్మెల్సీ పట్టభద్రుల ఎన్నికల తుది ఎలక్టోరోల్ పబ్లికేషన్ చేయనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 2021 ఎన్నికల్లో 87177 మంది పట్టభద్రులు నమోదుచేసుకోగా, ప్రస్తుతం ఇప్పటివరకు 53463 మంది దరఖాస్తు చేసినట్లు ఆయన అన్నారు. 107 పోలింగ్ కేంద్రాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటుచేయనున్నట్లు ఆయన అన్నారు.